17వ సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,3 ఫిబ్రవరి 2024


## జిల్లా కలెక్టర్‌తో నూతన డిఆర్ఓ పుష్పమణి భేటీ



**ఏలూర,మేజర్‌న్యూస్ :**ఏలూరు కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారినిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన డి.పుష్ప మణి అనంతరం ఏలూరు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్ఓ ను అభినందించారు.

## జిల్లా కలెక్టర్‌తో జిల్లా నూతన ఎస్.పి వేజెండ్ల అజిత భేటీ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా నూతన ఎస్పిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేజెండ్ల అజిత శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా ఎస్పీ వి.అజితతో కొద్ది సేపు చర్చించారు.జిల్లాను శాంతి భద్రతల విషయంలో ముందు ఉంచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్.పిని కోరారు.







# నేడు జరిగే బహిరంగ సభకు సర్వం 'సిద్ధం'

**– వైయస్సార్సీపి కేడర్‌కు దిశా నిర్దేశం చేయనున్న సీఎం జగన్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** నేడు 3వ తేదీ శనివారం ఏలూరు జిల్లా దెందులూరు సహారా గ్రౌండ్ లో జరగబోయే సిద్ధం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైసిపి నాయకులు తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనేఈసభకుఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్,జడ్పీ చైర్మన్లు, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నుండి పార్టీ కేడర్ లక్షలాదిగా హాజరవుతారని ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి వెల్లడించారు. ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలందరూ పాల్గొని సభను విజయవంతం చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం,



అభివృద్ధి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,ఈ విషయాలను ప్రతి ఒక్క కార్యకర్తకు తెలపడమే సభ ముఖ్య ఉద్దేశమని మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని అన్నారు.భీమిలి బహిరంగ సభ విజయవంతం కావడంతో అనంతరం రెండవ బహిరంగ సభకు ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం ముస్తాబయింది.రాబోయేఎన్నికల్లో పూర్తిస్థాయిలో గెలుపొందే విధంగా వైనాట్ 175 అంటూ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి పుట్టు సత్యనారాయణ, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీతలశీలరఘురాం, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ ప్రసాద్, ఎమ్మెల్యేలు కొటారు అబ్బయ్య చౌదరి, మేకపాటి ప్రతాప్ అప్పారావు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సీఎం జగన్, 5న చంద్రబాబు ఏలూరు జిల్లాకు రాక





**ఏలూరు,సూర్యబ్యూరో:** వైయస్సార్సీపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల మూడో తేదీ శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే సిద్ధం సభకు హాజరవుతుండగా, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు ఈ నెల5వ తేదీ సోమవారం చింతలపూడి పర్యటనకు వస్తున్నారు. నేడు జరిగే సిద్ధం సభకు అధికార వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకులు ,రాష్ట్ర మంత్రులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపున ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలనుండి వైసీపీ పార్టీ క్యాడర్ లక్షలాదిగా తరలి వస్తారని, వారి ఉద్దేశించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తారనినాయకులు వెల్లడించారు. వచ్చే ఎన్నిక లకు పార్టీ క్యారెక్టర్ ను సిద్ధం చేసే క్రమంలో ముఖ్యమంత్రి జగన్ భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. కాగా ఈనెల 5వ తేదీన ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు చింతలపూడిలో జరిగే 'రా కదలిరా' సభలో ప్రసంగించదానికివిచ్చేస్తున్నారు.ఆయన పర్యటనకు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజైనాచింతలపూడి నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటిస్తారా?అనితెలుగు దేశం కేడర్‌లో చర్చినియాంశంఅయిందిమొత్తం మీద ఈనెల 3న వైయస్ జగన్,5న చంద్రబాబు ఏలూరు జిల్లాకు వస్తుండడంతో రాష్ట్రం లో ఎన్నికల వేడి ఆరంభమైందని చెప్పవచ్చు.

## శాశ్వత నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.2లక్షలు విరాళం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ శ్రీ వకుళ్ళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు నల్లజర్ల వాస్తవ్యులు బుడిగిన బాలకృష్ణ రూ1లక్ష 5రూపాయలు విరాళాన్ని, హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ వెంకట సుబ్రహ్మణ్య విజయకృష్ణ 1లక్ష విరాళాన్ని ఓకులమాత నిత్యాన్నదాన ట్రస్ట్ కు అందించారు. దేవాలయ ఏఈవో మెట్టుపల్లి దుర్గారావు,సూపర్డెంట్ హయగ్రీవచారి దాతకు విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## వైయస్సార్ ఆసరా చెక్కు అందజేసిన ముదునూరి




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**వైయస్సార్ ఆసరా పథకం వరుసగా నాలుగు విడతలు నగదును పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మల ఖాతాలో జమ చేసి వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

పురపాలక సంఘం పరిధిలో 11,వార్డు నుండి 27వార్డు లకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల గ్రూపులకు నాలుగోవ విడత వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్డు హైవే గార్డెన్స్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో జరిగినదిఈ కార్యక్రమం నకు రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ డాకె వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సభలో ప్రసాదరాజు మాట్లాడుతూఆసరా పథకం కింద నరసాపురం నియోజకవర్గంలో 3,787,స్వయం సహాయక సంఘాల గ్రూపులు 37,845 మంది సభ్యులకు మొదట విడతగా రూ:38.55 కోట్లు రెండో విడతగా 38.62 కోట్లు మూడవ విడతగా 38.52 కోట్లు నాలుగో విడతగా రూ:38.52 కోట్లు మొత్తం నాలుగు విడతలుగా వైయస్సార్ ఆసరా నిధులు రూ:154. 28,కోట్లు రూపాయలు నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వేయడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని లక్ష్యంతో మన ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. దేశంలో మరి ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మహిళ సాధికారత మహిళ సంక్షేమ కోసం అర్హత ప్రామాణికంగా మన ప్రభుత్వం ప్రతి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈరోజు పట్టణంలో జరిగే 11 నుండి 27 వార్డులకు సంబంధించిన 326 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు 3260, మంది అక్క చెల్లెమ్మలకు సున్నా వడ్డీ గా రూ: 2 కోట్ల 93 లక్షల 75 వేల రూపాయలు విలువగల నమూనా చెక్కును స్వయం సహాయక సంఘాల గ్రూపులకు ఆయన అందించారు. ఈ ప్రభుత్వం వచ్చాక మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఐదు సంవత్సరాలు కాలంలో చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. రూ: 82 కోట్లతో రక్షిత మంచి నీటి సరఫరా కొరకు శాశ్వతంగా పైపులైను నిర్మాణమును చేస్తున్నమన్నారు. రూ:86 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శాశ్వతమైన నిర్మాణము పనులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు.విద్యవైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వాలు లాగా అవినీతికి ఎక్కడ చోటు లేకుండా ప్రతి 60కుటుం బాలకు ఒకవాలంటరీ 2,వేల ప్రజలకు ఒక సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను చేరువ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని అర్హులైన వారికి అందిస్తున్నామని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మీరందరూ మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని,షేక్ బుల్ మస్తాన్, ఏడిది కోట సత్యనారాయణ, భూసారపు జయప్రకాష్ ,కాగిత సత్యవాణి, గోరు రమాదేవి, సిర్రాకాంతమ్మ,కేసరి గంగరాజు, కొప్పినీడి శివాజీ, తాడి సుబ్బన్న,కావలి రామ సీత,జిల్లెల్ల దిలీప్, డిఇఒ రామాన షణ్ముఖ, స్వయం సహాయక సంఘాల ప్రెసిడెంట్లు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నర్సాపురం పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా గూడూరి ఉమాబాల



**ఏలూరు,సూర్యబ్యూరో:** భీమవరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ న్యాయవాది దివంగత పంపన చంద్రశేఖర్ కుమార్తె న్యాయవాది గూడూరి ఉమాబాల వైసిపి నరసాపురం పార్లమెంటు అభ్యర్థిగా శుక్రవారం రాత్రి పార్టీ అధిష్టానం ప్రకటించింది.

రాష్ట్రంలో ఆరో విడత కొన్ని స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వ సలహాదారు, పార్టీ ముఖ్య నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి నరసాపురం పార్లమెంటరీ స్థానానికి గూడూరిఉమాబాలను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. కాగా ఏలూరు, నరసాపురం 2 పార్లమెంటరీ స్థానాల్లో అధికార వైఎస్ఆర్సిపిబీసీ అభ్యర్థులను నిలిపినట్టయింది.

# 165 స్థానాల్లో టిడిపి - జనసేన కూటమి విజయం ఖాయం

**జగన్ రాక్షస పాలన అంతం కోసం ప్రజలు సిద్ధం**
**– మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ధ్వజం**



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**భవిష్యత్ రాజకీయాల్లో జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండకూడదనే ఉద్దేశంతో యువ చైతన్యంతో జనసేన టిడిపి కూటమికి 175 నియోజకవర్గాల్లో 165 స్థానాలు గెలుపు ఖాయమని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెనుగొండ లోని వేంద్ర వారి వీధి ,కోడిపందాలు దిబ్బ కాలనీలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ నిర్వహించారు. అడుగడుగున మహిళలు, యువకులు పితాని సత్యనారాయణకు నీరాజనాలు పలికి హారతులు పట్టారు. ఏప్రిల్ లో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పితాని సత్యనారాయణ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి మోసపు మాటలు చెప్పడానికి సిద్ధమై ఎన్నికల శంఖారావంలో ప్రజల ముందుకు జగన్ రెడ్డి వస్తున్నారని ఆయన విమర్శించారు. మోసపూరిత వాగ్దానాలు జగన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. స్థానిక శాసన సభ్యుడు జెండాలు కట్టి, వాహనాలు పెట్టి డ్వాక్రా మహిళలను బెదిరించి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాడని విమర్శించారు. ఐకెపి అధికారులతో డ్వాక్రా మహిళలను బ్లాక్ మెయిల్ చేసి మనసారా ఆసరా కార్యక్రమానికి ఆఫీసుకు రాకపోతే పథకాలు రద్దు చేస్తామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. మద్యం మాఫియా ,ఇసుక మాఫియా, రాక్షసుడు పాలన అంతమొందించేందుకు ప్రజలు, యువత, మహిళలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు .కల్తీ మద్యం, ఇసుక, ఇళ్ల పట్టాల అమ్మకంతో దోచుకున్న డబ్బులు ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల్లోకి వచ్చే దమ్ము, ధైర్యం లేదని, ప్రజల వద్దకు వస్తే ప్రశ్నిస్తారని భయం పట్టుకుందన్నారు. భవిష్యత్ గ్యారెంటీ పథకాలు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. మహిళలు యువకులు మార్పు కోరుకుంటున్నారని రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి సాధ్యమని జనసేన ఆచంట నియోజకవర్గం చేగొండి సూర్య ప్రకాష్ అన్నారు. సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా చేసి వారి నిధులను మళ్లించిన దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని పిల్లి సత్తిరాజు ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ అన్నారు సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ ప్రజల్లోకి వెళుతుందని అన్నారు.రాబోయేది తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అని మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం ,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ,తల్లికి వందనం పేరట ఎంత మంది విద్యార్థులు చదువుతున్న ఒక్కొక్కరికి 15000 రూపాయలు పంపిణీ, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు 1500 రూపాయలు భరోసా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేది చంద్రబాబు ప్రభుత్వమేనని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త చేగొండి సూర్య ప్రకాష్ , మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు ఛాంబర్ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, మాజీ జెడ్పిటిసిరొంగల రవికుమార్,మండల కార్యదర్శి గుత్తుల లోకేష్ ఆచంట నియోజకవర్గం పరిశీలికులు వెంకటరామరాజు సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి , బీసీ సాధికార కమిటీ నరసాపురం పార్లమెంట్ అధ్యక్షులు చలుమూరి శ్రీనివాస్ లీగల్ సెల్ మండల అధ్యక్షులు వేంద్ర రవికుమార్ జనసేన జిల్లా కార్యదర్శి చిట్టూరి శ్రీనివాస్ జనసేన మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శులు ఆకుల గుణప్రసాద్ రామోజు శివప్రసాద్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు గుర్రాల సూర్యనారాయణ గుర్రాల శ్రీనివాస్ టిడిపి అధ్యక్షులు కటిక రెడ్డి నానాజీ వేంద్ర రాము రొక్కల సురేష్ మండా ప్రసాద్ తెలుగు యువత నియోజవర్గ నాయకులు ఎం వెంకటేష్%ఎ% మండల బీసీ సెల్ అధ్యక్షులు చలుమూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు భారీ బందోభస్తు చర్యలు

**– నేటి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 3వ తేదీ శనివారం పర్యటన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఏలూరు మల్కాపురం గ్రామంలో బహిరంగ సభను నిర్వహిస్తున్న పర్యటన సందర్భంగా పోలిసు అధికారులకు,సిబ్బందికి జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పలు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సభా ప్రాంగణంలో ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్య త ముఖ్యంగా పోలీసు అధికారులు పై ఉన్నదని రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండాబందోబస్తుడ్యూటీలను నిర్వర్తించాలని,వాహనాలలోవచ్చే ప్రజలను సక్రమమైన మార్గాలలో సభాస్తాలకి చేరుకునేలాగా తగిన చర్యలుతీసుకోవాలనికోరారు. పోలీసు అధికారులు ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని,వివిఐపి భద్రత కొరకు పోలీస్ అధికారులు అలసత్వం ప్రదర్శించకుండాఉద్యోగ నిర్వహణ చేయాలని,సభానంతరం ప్రజలు గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేలాగా పటిష్టమై నటువంటిచర్యలు తీసుకోవాలని సిబ్బందికి దశదిశను నిర్దేశించినారు.ముఖ్యమంత్రిపర్యటననేపథ్యంలో మొత్తం 3298 మంది సిబ్బంది సేవలను వినియోగిస్తున్నట్లు అదనపు ఎస్పీలు ఏడుగురు డిఎస్పీలు23సీఐలు 78 ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు 197 హెడ్ కానిస్టేబుల్స్, ఏఎస్ఐలో 478 మంది పోలీస్ కానిస్టేబుల్స్ 1119 మంది మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ 199 హెూంగార్డ్స్ 80 మంది మ హిళా హెూం గార్డ్స్ 60 మంది ఏఆర్ సిబ్బంది 167 స్పెషల్ పార్టీ 164 సిబ్బందిని ఈ డ్యూటీల కొరకు వినియోగిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.

## నూతన ఎఎస్‌పి స్వరూపారాణి జిల్లా ఎస్పితో భేటీ





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా జి.స్వరూపారాణి పదవి బాధ్యతలను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎం.జె.బి భాస్కరరావువద్దనుండి స్వీకరించినారు. నూతన అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిస్వరూపారాణినిఅధికారులుఅందరూ పుష్పగుచ్చములు అందించి అభినందనలను తెలియజెశారు.జి.స్వరూప రాణి ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏలూరు జిల్లా ఎస్పీమేరీ ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత**





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:**ఆసరా పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారని ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలకు అండగా ఉంటూ క్రమం తప్పకుండా పథకాలను అందిస్తున్న మన జగనన్నను మళ్ళీ సీఎం చేయాలని హెూంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు.శుక్రవారం ఉదయం మార్కెట్ యార్డు ఆవరణలో నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఇలా సాధికారతకు ఆసరా ఎంతో దోహదపడుతుందన్నారు. ద్వారకాతిరుమల మండలంలో1524స్వయంసహాయక సంఘాలకు 15,240 మంది సభ్యుల ఖాతాలలో 16 కోట్ల 9 లక్షల 28,వేల 734 రూపాయలు ఆసరాలో భాగముగా అందించామన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా పలు బహుళ జాతి సంస్థలు ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికపరమైన కష్టాలు ఉన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపినాయకులు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో సమస్యలపై రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం తుది ఓటరు జాబితా పబ్లికేషన్ రోజు నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఓటరు జాబితా ఫారమ్‌లు,ఎస్–ఎస్ఆర్– 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు తదితర అంశాలపై రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు.

అనోమలిస్ పెండింగ్, తుది ఓటరు జాబితాపై ఓట్లు చేర్పులు, తొలగింపులు, సవరణలు, 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల భద్రత,వెబ్‌కాస్టింగ్ సీసీ కెమరాల ఏర్పాటు,పోలీస్‌స్టేషన్లు,కౌంటింగ్‌సెంటర్లు,అసెంబ్లీ మ్యాపింగ్ ,ఎన్నికల సిబ్బంది,ఆర్వోలు ఏఆర్వోలు వేకెన్సీస్,పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,డిఆర్ఓ,డి.పుష్ప మణి,ఏలూరు ఆర్డీవో ఖాజావలి పాల్గొన్నారు.

# న్యాయవాదుల బంద్‌కు తెలుగుదేశం మద్దతు




నరసాపురం, మేజర్‌న్యూస్ :భూహక్కు చట్టాన్ని (యాక్ట్ 27/2023) వ్యతిరేకుస్తు నర్సాపురం బార్ అసోసియేషన్ పిలుపు మేరకు లాయర్లు చేస్తున్న బంద్ కు మద్దతుగా టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గతెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు పోల్గొనీ తమ సంఘీభావం తెలిపారు.వీరితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్ల దానయ్య నాయుడు,కొప్పాడ రవి, సంకు భాస్కర్ నాయుడు,కొల్లు పెద్దిరాజు,జక్కం శ్రీమన్నారాయణ,అధికారి అనంతరామారావు,వాతాడి ఉమ గోపాలం, చెల్లుబోయిన వాసు,కాగితపు వెంకటరావు, పొన్నాల నాగబాబు,ఎండి.మౌలాలి,ముస్కుడిరవి,కొరాడి పాపారావు,ఎన్.రామకృష్ణ, ఎ.కిరణ్,ఎం.మూర్తి,నక్క ఆనంద్ బాబు,తిరుమణి శశిదేవి,బస్వానీ నాగమణి బొర్రా చిన్నాయమ్మ,వి.నాగేశ్వరావ్, గోడి సత్యనారాయణ వి.సత్యనారాయణ, శ్రీరామచంద్రమూర్తి,సోమరాజు శ్రీను,బోగిరెడ్డి ముత్యం తధితర టీడీపీ నాయకులు, న్యాయవాదులు కార్యక్రమంలో పోల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** మండలంలో ఓ పూరిల్లు దగ్ధమైన సంఘటన శుక్ర వారం చోటు చేసుకుంది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మద్ది గట్ల గ్రామంలో నివసిస్తున్న బీర బోయిన రమణమ్మ కు చెందిన పూరిళు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అకస్మాత్తుగా మంటలు చెల రేగడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు అక్కడకు చేరి ఇంట్లోని వస్తువులను బయటకు తీసుకొచ్చారు.సుమారు 70 వేల అస్తి నష్టం జరిగింది.సంఘటన స్థలికి రెవెన్యూ అధికారులు సందర్శించి పంచనామా నిర్వహించారు.ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పివేశారు.

# డిఆర్వో కె.కృష్ణవేణి సేవలు అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**




**భీమవరం,మేజర్‌న్యూస్ :**స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరం నందు పూర్వపు డిఆర్ఓ కె.కృష్ణవేణికి ఆత్మీయ సన్మాన సభను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. జిల్లా విభజన అనంతరం డిఆర్ఓగా కె.కృష్ణవేణి 2022 ఏప్రిల్ 4న భీమవరం కలెక్టరేట్ నందు విధుల్లో జాయిన్ అయ్యి సుమారు 20నెలలుపాటు విధులను నిర్వహించడం జరిగింది. అనంతరం రెండు నెలల క్రితం ఏపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ కు జనరల్ మేనేజర్గా ఆమె బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంలో నేడు కలెక్టరేట్ నందు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విభజన తొలి రోజుల్లో సరైన మౌలిక వసతులు లేకపోయినా పరిపాలనను చక్కగా ఒక తాటిపై తీసుకొవచ్చి నిర్వహించడంలో డిఆర్ఓ పాత్ర ఘనమైనదన్నారు. నూతన జిల్లా పరిపాలనలో డిఆర్వో కె.కృష్ణవేణి 100శాతం భాగస్వామ్యాన్ని అందించారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనియాడారు. పూర్వపు జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి మాట్లాడుతూ అందరి సహకారంతో నా వంతు పాత్రను పోషించానన్నారు.పరిపాలనసక్రమంగా సాగేందుకు అన్ని స్థానాల్లోని అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే విజయవంతం చేయగలమన్నారు.చివరిగా డిఆర్ఓ దంపతులకు జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తాహాసిల్దార్లు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలనుఅందజేసి సన్మానించడం జరిగింది.ఈ సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంఛార్జి డిఆర్ఓ బి.శివన్నారాయణరెడ్డి, భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం కె.శ్రీనివాసులు రాజు, ఎం.అచ్యుత్ అంబరీష్, కె.చెన్నయ్య, కలెక్టరేట్ కోఆర్డినేషన్ తహాసిల్దార్ వై.దుర్గా కిషోర్, జిల్లాలోని తహాసిల్దారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బాధ్యతగా పెంచాలి
## ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.విజయ కుమారి



పెనుగొండ,మేజర్‌న్యూస్: చెఱుకువాడ అంగన్ వాడి కేంద్రం 2 నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లని రక్షించు–ఆడపిల్లని కాపాడు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. విజయ కుమారి మాట్లాడుతూ ఆడపిల్లలను హక్కులు, ఆరోగ్యం, సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికలను రక్షించాలి. విద్యలో నిర్లక్ష్యం భారీ మూల్యానికి దారితీస్తున్నందున బాలికలను చదివించాలి. అన్ని రంగాల్లో ఆరితేరి విద్యతో వికసించే బాలిక అందిరావడం వల్ల సమాజం పురోగతి చెందగలుగుతుంది. హుందాగా జీవించడానికి, తన హక్కుల గురించి తెలుసుకోవడానికి, ఉపాధి బాటలో నడవడానికి బాలికను రక్షించి, చదివించడం తల్లిదండ్రులు తమ కర్తవ్యంగా ఎంచుకోవాలి.ఎవరి ఆడపిల్లను వారు చాలా బాధ్యతగా పెంచాలి అని అన్నారు. ఇది మనందరి బాధ్యత అని అన్నారు . ఈ కార్యక్రమంలో తల్లులు, కిషోరబాలికలు,అంగన్వాడికార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ




**పెదవేగి మేజర్ న్యూస్ :**పెదవేగి మండలంలోని ఎరువుల దుకాణాలను (ఏడిఏ)ఆర్.వెంకటరమణి శుక్రవారం తనిఖీ చేశారు ఈ తనిఖీలు భాగంగా విజయరాయి బాపిరాజు గూడెం కొండలరావు పాలెం గ్రామాల్లో ఎరువులు దుకాణాలను సందర్శించి దుకాణ యాజమాన్యం అమ్ముతున్న బస్తాలు పరిశీలించారు అదేవిధంగా దుకాణానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ లైసెన్సులు ఓ పారాలు గోడాములు అన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆథరైజేడ్ డీలర్ వద్దనే మందులు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు తగిన బిల్లును తీసుకోవాలని సూచించారు అదేవిధంగా దుకాణదారులు ఎప్పటికప్పుడు ఓఫారం తీసుకోవాలని జిఎస్టి లైసెన్స్ వివరాలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏడిఏ తోపాటు మండల వ్యవసాయ అధికారిని ఎం ప్రియాంక పాల్గొన్నారు.

## గురుకులంలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

**ఇంగ్లీష్ మీడియంలో బాలికలు**



**పెనుగొండ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఆచంట నియోజవర్గం పెనుగొండ గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికలు) ఐదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకు విద్యార్థినుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని, అర్హులైన విద్యార్థినులు ఫిబ్రవరి నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు టీ.ఎస్తేర్ క్వీని కోరారు. వివరాలకు పెనుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పనివేళలలోగాని లేదా 9550402822, 90144 18727 నెంబర్లలో సంప్రదించవచ్చు అన్నారు.

## న్యాయవాదులకు బండారు మద్దతు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం ను (యాక్ట్ 27/2023) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పాల్గొని మద్దత్తు తెలిపారు. బంద్ లో భాగంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసేందుకు మరో చట్టం చెయ్యటం దుర్మార్గమన్నారు. భూ హక్కు చట్టం రద్దు చెయ్యాలని ఎన్నో రోజుల నుండి పోరాటం చేస్తున్న జగన్ పట్టించుకోవటం లేదనీ అన్నారు. భూ హక్కు చట్టం వల్ల భూ యజుమానులకు రక్షణ లేకుండా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సత్య శ్రీయాన్‌ను ఆశీర్వదించిన నాయుడు



**నరసాపురం, మేజర్‌న్యూస్** :పట్టణానికి చెందిన దవల సత్యం కుమారుడు నామకరణం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు పాల్గొనిసత్య శ్రీయాన్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు, కొవ్వలి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## కలహాలకు పోకుండా
## భార్య భర్తలు సమన్వయంతో జీవించాలి

**– పిల్లలు భవిష్యత్తును తీర్చిదిద్దాలి**





**ఏలూర,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ శుక్రవారం స్థానిక దిశా వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. దిశ వన్ స్టాప్ సెంటర్ పనిచేస్తున్న విధివిధానాలను,బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు.అలాగే దిశా వన్ స్టాప్ సెంటర్లో ఉన్న భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ కుటుంబంలో చిన్న చిన్న తగాదాలు వస్తాయని, భార్యాభర్తలు ఇరువురు సర్దుకుపోవటం ద్వారా ఆ సంసారం సాఫీగా సాగుతుందని,కుటుంబ కలహాలు పిల్లల భవిష్యత్తు మీద పడుతుందని, కావున భార్యాభర్తలు ఇద్దరూ సమన్వయంతో నడుచుకోవాలని సూచించారు.అనంతరం పత్తేబాదులోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని (నిశ్చింత) సందర్శించి వారికి అందిస్తున్న ఆహార పదార్థాల, వైద్య సదుపాయాల పైన వివరణ అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడున్న వృద్ధులకు ప్రభుత్వం అందించే పథకాల పైన అలాగే సీనియర్ సిటిజన్ యాక్టు పైన అవగాహన కలిగించారు.

## అధికారుల నిర్లక్ష్యంతో 9 సంవత్సరాల బాలుడు మృతి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పిచ్చి వీధి కుక్కలు లపై చర్యలు తీసుకోమని,రోడ్డు వెంబడి వెళ్లే పిల్లలను,కరుస్తున్నాయని ఎన్నిసార్లు వేడుకున్నా కరుణించిన వైనం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పిచ్చి కుక్క కరిచి 9 సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన లింగపాలెం మండలంలోచోటుచేసుకుంది.అధికారుల నిర్లక్ష్యం వలనే నిండు ప్రాణం బలి అయిందని స్థానికులు మండిపడుతున్నారు.

# తుది ఓటర్ల జాబితాలో తప్పిదాలు లేకుండా చూడాలి




భీమవరం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాధారణ ఎన్నికల సన్నద్ధత,పలు అంశాలపై సమీక్ష శుక్రవారం నిర్వహించి దిశా నిర్దేశం చేయగా స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిజిల్లాకలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి,ఇంఛార్జి డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, తదితర సంబంధిత ఈఆర్వో లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఆర్ఓలు,ఎఈఆర్ఓలు, నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిఈఓ కు వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో,ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా అన్ని రకాలుగా చర్యలు చేపడుతున్నామని పలు వివరాలు తెలిపారు.

ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, తణుకు మున్సిపల్ కమిషనర్ బి.వెంకట రమణ, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, ఎం.అచ్యుత్ ఆనంద్, కె.చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధుర్, జిల్లా సర్వేయర్ జాషువా, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు ఉన్నారు.

# గెలుపు గుర్రాల కోసం పార్టీల అన్వేషణ

ప్రత్యర్థిని ఎదుర్కొనే అభ్యర్థి కోసం వెతుకులాట
ఈసారి మహిళలకి ఇస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో అధిష్టానాలు




బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : రేసు గుర్రాల కోసం ఆయా పార్టీల అధిష్టానాలు అన్వేషణ ఇంకా కొనసాగుతూనే ఉంది. పాత వారికి అవకాశం ఇస్తారా?కొత్తవారికి ఛాన్స్ఇస్తారా? అనేసందిగ్ధంలో నియోజకవర్గ ప్రజలుఉన్నారు .ప్రస్తుతం వైయస్సార్సీపి టికెట్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు భార్య తెల్లం రాజ్యలక్ష్మికి ఖరారు చేసినప్పటికీ కొంతమంది ఆశావాహులు వారి ప్రయత్నాలు ఇంకా చేసుకుంటూనే ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులపై పార్టీ అధిష్టానం ఇంకా సర్వే చేయిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో సీటు ఇచ్చి మళ్లీ మార్చిన విధంగా చివరి నిమిషంలో ఇక్కడ కూడా అభ్యర్థిని మారుస్తారా? అనినియోజ కవర్గంలోగుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా వైయస్సార్సీపి టికెట్ రేసులో నలుగురు ఉండగా తెలుగుదేశం పార్టీ టికెట్ రేసులో నలుగురు ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి నియోజకవర్గస్థాయి నాయకులు ఉండగా ప్రత్యర్థిని ఎదుర్కొనే అభ్యర్థుల్లో మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీను,బొరగం శ్రీను ఉన్నారు. అయితే ఆయా పార్టీల దృష్టిలో ఎవరు ఉన్నారనేది అర్థం కాక ఎవరికి వారు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే ఆయా పార్టీలు ఆశావాహ అభ్యర్థులపై సర్వేలు చేయించాయి. ప్రత్యర్థిని ఎదుర్కొనే దీటైన అభ్యర్థి కోసంఆయా పార్టీలు అన్వేషిస్తున్నాయి. కొంతమంది ఆశావహులు నాయకుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తుంటే మరి కొంతమంది నేరుగా అధిష్టానం వద్దకే క్యూ కడుతున్నారు.ఎమ్మెల్యే టికెట్ కోసం ఒకప్పుడు నియోజకవర్గంలో బడా నాయకులను కలిసి వారి ద్వారా అధిష్టానాన్ని కలిసేవారు. ఇప్పుడు ఆ విధానం పోయి ఎవరికివారునేరుగా అధిష్టానం వద్దకు వెళ్లి తమబయోడేటాని ఇచ్చి సీటు ఇవ్వాలంటు అభ్యర్థిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫునతనకుసీటు ఇవ్వాలని బుట్టాయి గూడెం మండలానికి చెందిన తెల్లం సూర్యచంద్రరావు అధిష్టానం వద్ద దరఖాస్తు అందజేశారు. ఆయన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు. అదేవిధంగా పోలవరం జడ్పిటిసి సవలం రామలక్ష్మి, పోలీసు డిపార్ట్మెంట్‌కి చెందిన తామా బాబురావు, పోలవరం ట్రెజరీ ఆఫీసులో పనిచేసే ఒక మహిళా ఉద్యోగి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆ మహిళ ఉద్యోగి పేరు పరిశీలనలో లేదని సమాచారం. వీరందరూ నేరుగా అధిష్టానం వద్దకు వెళ్లి తమ దరఖాస్తులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ప్రస్తుత కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఇద్దరు అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు.మాజీ ఎమ్మెల్యే కోడలు బుట్టాయిగూడెం మండలానికి చెందిన మొడియం సూర్యచంద్రం అధిష్టానం వద్దకు వెళ్లి సీటు తమకు కేటాయించాలంటు అభ్యర్థించినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ ఇంతవరకు అభ్యర్థుల్ని ప్రకటించకపోవడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఎవరి ఊహలు ఎవరి ఆలోచనలు ఊహకు అందడం లేదు. ఇక జనసేన పార్టీ విషయానికి వస్తే ప్రస్తుత కన్వీనర్ తప్ప ఇంతవరకు ఎవరు ఆ పార్టీ అధిష్టానం వద్దకు వెళ్లి దరఖాస్తు ఇచ్చినట్లు లేదనే సమాచారం. తెలుగుదేశం పార్టీకి పోలవరం కంచుకోటగా ఉంది. తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తుల్లో భాగంగా పోలవరం జనసేన పార్టీకి ఇచ్చే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అదే జరిగితే జనసేన పార్టీ అభివృద్ధికి పాటుబడిన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిర్రీ బాలరాజు పరిస్థితి ఏమిటంటూ పలువురు నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఏది ఏమైనా పార్టీ అధిష్టానాలు అభ్యర్థులను ప్రకటించే వరకు నియోజకవర్గంలోని ప్రజల్లో ఉత్కంఠ నెలకొంటూనే ఉంటుంది.

# మళ్లీ జగన్ గెలిస్తే భావితరాల భవిష్యత్తు నాశనం

**మాజీ ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్యే మంతెన రామరాజు**




**కైకలూరు, మేజర్ న్యూస్:** ఆటపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రా కదలిరా కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాగంటి బాబు మాట్లాడుతూ ఈనెల 5వ. తారీఖున ఏలూరు పార్లమెంటు పరిధిలోని చింతలపూడిలో రా కదలిరా భారీ బహిరంగ సభకు చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఏలూరు పార్లమెంట్ లో ఉన్న ఏడు నియోజకవర్గాల నుండి లక్ష యాభై వేల మందితో ఏర్పాటు చేశామని అన్నారు.. మొదట నుండి బీసీలు తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. ఎన్ టి రామారావు హయాంలో బీసీలకు 24 శాతం చేయగా చంద్రబాబునాయుడు హయాంలో 34 శాతం చేశారని అన్నారు. బీసీలు అంటే ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి అమరావతి లేదు. పోలవరం లేదు. ఓ ప్రక్కన చూస్తే సరైన రోడ్లు నిరుద్యోగ ఉపాధి కంపెనీలు ఫ్యాక్టరీలు ప్రాజెక్టులు లేవు, ఈ రాష్ట్రాన్ని దొంగల దోపిడి చేసిన వారికి తెలుసు.. వైయస్సార్ పార్టీ నాయకులు ఎవరైనా సరే భగవంతుడి గుడి దగ్గరకు వచ్చి మేము ఏ తప్పు చేయలేదని దేవుడి మీద ప్రమాణం చేయగలరా అని సవాలు విసిరారు. కైకలూరు టిడిపి ఇంచార్జ్ మంతెన రామరాజు మాట్లాడుతూ రా కదలిరా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, చంద్రబాబు నాయుడు ఆత్మగౌరవం నిలబడే విధంగా భారీ సంఖ్యలో కదిలి రావాలి...చింతలపూడి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, పెనుమత్స త్రినాధ రాజు, వీరమల్లు నరసింహారావు, బొమ్మన బోయిన విజయలక్ష్మి, వీరబత్తిన సుధా, పూల రాజి, అం డ్రా జు శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 4న కూచిపూడి, జానపద నృత్య పోటీలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** క్షత్రియ కల్యాణ మండపంలో ఈనెల 4 ఆదివారం క్షత్రియ సంక్షేమ పరిషత్, శ్రీ గౌరీ శంకర్ సంగీత, నృత్య కళా అకాడమీ సారధ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల కూచిపూడి ,జానపద నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు విశ్వనాథ రాజు చెప్పారు. క్షత్రియ పరిషత్ భవనంలో మీడియాతో మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన వార్కి రూ.56 వేల బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఇంకా మీడియా సమావేశంలో అకాడమీ అధ్యక్షులు అయినాల సూర్య నారాయణ మూర్తి, డా కెఎస్పిఎన్ వర్మ, ముత్యాల శ్రీనివాస్, విస్సకోట వెంకట రమణ, తోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కోసం కళాబృందం పర్యటన





**పోలవరం,మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి దేశంలో మరోసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ జబర్దస్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం పోలవరం మండలంలో శుక్రవారం ప్రచారాన్ని నిర్వహించింది. పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట, పట్టిసీమ , గూటాల, పోలవరం గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తపన ఫౌండేషన్ సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం పోలవరం మండలంలో ప్రచారాన్ని నిర్వహించింది. మొదట పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేటలోని స్కూల్ గ్రౌండ్ లో ఆవరణలో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్యలు సినీ పాటలు ద్వారా స్థానిక ప్రజలను అలరించారు. ఓటు హక్కు ఆవశ్యకతను తెలియజెప్పి ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గారపాటి చౌదరినీ పార్లమెంట్ సభ్యునిగా గెలిపించుకుంటే ఏలూరు మరింత చెందుతుంది అని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ వివరించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు కరిబండి నాగరాజు, నియోజవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, కో కన్వీనర్ వెంకటలక్ష్మి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి
శనివారం
3 ఫిబ్రవరి 2024



# వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి. పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. బర్రింకలపాడు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల 9, 10 తరగతి విద్యార్థులకు వృత్తివిద్యాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి లో ఉన్న సి టి ఆర్ ఐ టొబాకో రీఛార్జ్ స్టేషన్లో పొగాకు మిర్చి పసుపు పంటలు పై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. అలాగే ఇండస్ట్రియల్ క్షేత్రస్థాయి పరిశీలన, కంప్యూటర్ విద్యపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే సమయంలో ఏ విద్యను అభ్యసించాలనే దానిపై వృత్తివిద్యలపై కూడా అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రిన్సిపాల్ పెద్దిరాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకయ్య, లక్ష్మణ్, ప్రశాంత్, కోటేశ్వరరావు, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నుండి 10 వేలు అందజేత




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** వైసిపి కార్యాలయము నందు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10, వేలు రూపాయల చెక్కును యలమంచిలి మండలం మేడపాడు గ్రామానికి చెందిన కుక్కల సోని కి పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు ఆరోగ్యపరంగా పెద్దపీట వేసి సహాయం అందజేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మేడపాడు గ్రామ అధ్యక్షులు గుర్రాల వెంకట్రావు, రాష్ట్ర యూత్ నాయకులు ఉచ్చుల స్టాలిన్ బాబు , గుంపర్రు గ్రామ అధ్యక్షులు ఉమా శంకర్ పితాని శ్రీనివాస్ రావు నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో వ్యవసాయ శాఖ అడ్రస్ గల్లంతు - ఎమ్మెల్యే నిమ్మల

**రైతు పోరుబాట పాదయాత్రలో కదం తొక్కిన కర్షకులు, టిడిపి, జనసేన శ్రేణులు**

**అడుగడుగునా నీరాజనాలు**






**పాలకొల్లు,మేజర్న్యూస్:**జగన్ పాలనలో వ్యవసాయ శాఖ,ఆ శాఖ మంత్రి అడ్రస్ గల్లంతయిందనిపాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామా నాయుడు ఆరోపించారు. పాలకొల్లు నియోజకవర్గంలో జగన్ ఐదేళ్ల పాలన రైతు వ్యతిరేక పాలనగా నిరసిస్తూ రైతు పక్షాన రైతు పోరుబాట పాదయాత్రను ఆయన మండలం లోని శివదేవుని చిక్కాల నుంచి శుక్రవారం ప్రారంభించారు. పాలకొల్లు నియోజకవర్గంలో 3 రోజులు పాటు 25 గ్రామాల్లో 80 కిలోమీటర్లు సాగే పాదయాత్ర సాగుతోంది. బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు,కాపవరం, వడ్లవాని పాలెం, జిన్నూరు మీదుగా రాత్రి మట్టపర్రు గ్రామం వరకు సాగింది. అక్కడే ఎమ్మెల్యే రామానాయుడు బసచేశారు.పాదయాత్రలో ఎమ్మెల్యే నిమ్మలతోపాటు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి జనసేన నాయకులతో పాటు వందలాదిగా కర్షకులు మహిళలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నిమ్మలదారిపొడవునా కర్షకులతో మమేకమవుతూ సమస్యలను ఆలకించారు. అక్కడక్కడ చేలోకిదిగి రైతులతో కలిసి వ్యవసాయ పనులు చేశారు.

పలుచోట్ల మహిళల హారతులు ఇచ్చి నుదుట కుంకుమ దిద్దారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత కష్టపడి పండించుకున్న ధాన్యం పంట కొనుగోలు పేరుతో జగన్ ప్రభుత్వం దోపిడీ చేసిన 5 వేల కోట్లు రైతులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం రైతువ్యతిరేకప్రభుత్వంగా ఆరోపించారు. అన్నదాత న్యాయం జరిగేలా జరగబోయే అసెంబ్లీ సమావేశంలో నా గళం వినిపిస్తానని తెలిపారు. అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో రైతాంగానికి అన్నివిధాలుగా న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ రామమోహన్ మాట్లాడుతూ జగన్ అన్ని రకాలుగా రైతాంగాన్ని దగా మోసం చేశాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ ప్రసాద్ చౌదరి, సెక్రటరీ తమ్మిరెడ్డి నాగేశ్వరరావు, కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చెట్టి బాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఇంటి శ్రీరాముడు, అందెకోటి వీరభద్రం,అంగర వీరభద్ర కుమార్, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, పెనుమత్స సాయిరాజు,సహదేవుడు, రాయి ప్రసాద్, కౌరు మురళి, పెనుమత్స శ్రీనివాసరాజు, వల్లూరి ధనుంజయ, దొడ్డ శ్రీనివాసరావు, నెక్కింటి ఆదినారాయణ, జనసేన నాయకులు సిద్దిరెడ్డి అప్పారావు, కొడవటి వరబాబు, శిడగం సురేంద్ర, నియోజకవర్గ ఇన్చార్జ్ తాళం రామలింగేశ్వర రావు, బందారు రాజేష్, ఎంపీటీసీ నడపన నరసింహస్వామి, బోనం నాని, చిట్టూరి ఆంజనేయులు, కడలి గోపి, పిబలరామరాజు, గొల్ల నాగయ్య, గంద్రోతి పెద్దరాజు, పల్లె సత్యనారాయణ, చొప్పల వెంకటరావు, గుమ్మాపు చిన్ని, పాలమూరు బోసు, పరసా ఏడుకొండలు, కోట్ల ధనకోటి, ఇబ్బా నాగార్జున, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, పార్టీ ప్రెసిడెంట్స్, క్లస్టర్స్, బూత్ కన్వీనర్స్, సేవ మిత్ర, సాధికార యువత, అభిమానులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 4 కిలోల గంజాయి పట్టివేత : ఒకరి ఆరెస్టు



ఏలూరు,మేజర్న్యూస్:ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్,పెదవేగి సిఐ కొండవీటి శ్రీనివాసరావు ఆదేశాలపై పెదపాడు ఎస్సై శుభ శేఖర్కి రాబడిన సమాచారం మేరకు కలపర్రు టోల్ ప్లాజా,కలపర్రు గ్రామం, పెదపాడు మండలం వద్ద నిందితుడు కె.ఇబ్రహీం హారీస్ ఎస్/ఓ ఇబ్రహీం అనే వ్యక్తి దగ్గర నుండి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రూ.10వేల ఖరీదు చేసేది తీసుకొని ముద్దాయి బస్సు నుండి కేరళకు తిరిగి వెళ్ళుచుండగా గురువారం 1న మధ్యాహ్నం 3-00 గంటలకు పెదపాడు ఎస్ఐ కె.శుభశేఖర్,అతని బృందం పెదపాడు మండలం కలపర్రు గ్రామం కలపర్రు టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకుని అతను వద్ద నుండి 4 కిలోల గంజాయి రూ.10 వేల నగదు 1500 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతం నుండి కేరళ రాష్ట్రానికి రవాణా చేయబడిన నిందితుడి డూప్లికేట్ ఆధార్ కార్డును స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేశారు.

## జిల్లా కలెక్టర్తో నూతన ఎఎస్పి భేటీ



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూ రు జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి స్వరూ పారాణి శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేశ్ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

## పెదవేగి ఎస్ఐగా రాజేంద్రప్రసాద్



**పెదవేగి,మేజర్న్యూస్:** పెదవేగి ఎస్ఐగా వి.రాజేంద్రప్రసాద్బాధ్యతలు చేపట్టారు. ఈయన కృష్ణా జిలా నుండి ఎన్నికల బదిలీలలో భాగంగా పెదవేగి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ఎం.లక్ష్మణ్ భీమవరం బదిలీ అయ్యారు.

### అగిరిపల్లి ఎంపిడిఒగా సామ్యూల్ బాధ్యతలు స్వీకరణ



**అగిరిపల్లి, మేజర్ న్యూస్:** అగిరిపల్లి ఎంపిడిఒగా పి.సామ్యూల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని తెలిపారు.

## ఏలూరు జిల్లాలో బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభం

**కళాకారుల టీంతో వినూత్న కార్యక్రమం**





**ఏలూరు, మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో జబర్దస్త్ కళాకారులు, ప్రముఖ సినీ గాయకులతో వినూత్న రీతిలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కేంద్రంలోని ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వినోద కార్యక్రమాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రచార వాహనాల ద్వారా ప్రజలకు వివరించనున్నారు. శుక్రవారం ఏలూరులోని శ్రీరామ్ నగర్ లో గల తపన ఫౌండేషన్ కార్యాలయం వద్ద బిజెపి ఎన్నికల ప్రచార వాహనాలకు బిజెపి నాయకులు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ చేతుల మీదుగా ప్రచార యాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 29వ తేదీ జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులతో బిజెపి చేసిన అభివృద్ధి గురించి ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి గారపాటి రేణుక, జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య ,ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, పార్లమెంట్ కన్వీనర్ కట్నేని లక్ష్మీ కృష్ణ ప్రసాద్, గుమ్మడి చైతన్య, గాది రాంబాబు, నగరపాటి సత్యనారాయణ, నాగం శివ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ




**పెదవేగి,మేజర్న్యూస్ :** నీటి నిల్వ ప్రాంతాలే దోమల నివాసానికి ప్రధాన కేంద్రాలని పరిసరాలు పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తద్వారా ప్రాణాంతక వ్యాధులైన డెంగు మలేరియా చికెన్ గున్యా వ్యాధులను అరికట్ట కోవచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు.స్థానిక పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న్యాయం పల్లి కూచింపూడి గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిశుభ్ర పరిసరాల వలన ఈగలు దోమలు పెరిగి వాటి ద్వారా అనేక రకాలైన అంటు వ్యాధులు ప్రబలుతాయని మనకు ఎక్కువగా హాని చేసే కీటకాలలో దోమ ప్రమాదకరమని, డెంగ్యూ మరియు మలేరియా కారక దోమలు మన గృహాల్లో గృహపరిసరాలు ఉండే మంచినీటి నిలువ ప్రాంతాలైన తొట్టెలు, డ్రమ్ములు, పూల కుండీలు, రుబ్బురోలు, ఫ్లవర్ వాసులు, మూతలు లేని నూతులు,పగిలిపోయిన ప్లాస్టిక్ వస్తువులు, పల్లపు నీటి ప్రాంతాలు ప్రాంతాల్లో దోమల పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకటి లేక రెండు సార్లు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దోమ చిన్న కీటకమైనప్పటికీ దాని కాటు ఎవరికి కనిపించినప్పటికీ దాని ద్వారా ప్రాణాంతక వ్యాధులు మనకు సంక్రమిస్తాయని కాబట్టి దోమల నిర్మూలన ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని దోమ కాటు నుండి సంరక్షించుకోవాలని, సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని, దోమతెరలు, సాయంత్రం సమయంలో వేపాకు పొగ వేసుకున్నట్లయితే దోమలు దరి చేరవని, నీటి నిల్వ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ చల్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య కార్యకర్త సత్యవాణి, ఏంఎల్ హెచ్సి డి.జయ మాధురి, హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారులకు మహర్దశ.. ప్రభుత్వ విప్ ముదునూరి



**మొగల్తూరు, మేజర్న్యూస్ :** గ్రామంలో రహదారులకు మహర్దశ పట్టను న్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు.శుక్రవారం మొగల్తూరు పంచాయితీ కొత్త కాయలు తిప్పలో జల జీవన్ మిషన్ నిధులు రూ:2.60, కోట్లతో 11 ఆవాసములకు నిర్మించే రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొగల్తూరు నుండి కొత్త కాయల తిప్ప, కేపీ పాలెం ,వరకు మొగల్తూరు ,పాత కాలువ సెంటర్, నుండి కొండా వారి పాలెం ,మీదుగా పాలకం చెరువు, వరకు రూ:2 , కోట్లతో నిర్మించిన ఆర్ అండ్ బి రహదారిని ప్రసాదరాజు ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో మొగల్తూరు నుండి కొత్త కాయలు తిప్ప, కేపీ పాలెం వరకు ,మొగల్తూరు పాతకాలవ సెంటర్ నుండి కొండా వారి పాలెం మీదుగా పాలకం చెరువు వరకు రూ:2 కోట్లతో :నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గ్రామంలో మంచినీటి ఎద్దడిని అధిగమించటానికి అదనపు ఓవర్ హెడ్ ట్యాంక్ మొగల్తూరు కొత్త కాయల తిప్ప 11 ఆవాసాలకు కొత్తగా పైపులైను నిర్మాణానికి రూ :3.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కొత్త కాయల తిప్ప లో 60 లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణమునకు భూమి పూజ చేయడం జరిగిందని ఆయన అన్నారు. మొగల్తూరు అంబేద్కర్ బొమ్మ దగ్గర ఒక ఓవర్ ట్యాంక్ నిర్మాణం లో ఉందన్నారు. కుక్కల వారి తోట పెద్దపల్లి పాలెం గ్రామాలకు సంబంధించి ఒక ఓవర్ హెడ్ ట్యాంకు ఈ సంవత్సరం నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం రూ:84 లక్షలతో రెండు పైపులైన్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేయటం జరుగుతుందన్నారు. 15, సంవత్సరాల క్రితం కొత్త కాయల తిప్ప, కేపీ పాలెం, మొగల్తూరు, పసలదీవి, మోడీ గ్రామాలకు వేసిన రోడ్లు అన్నారు. మరల ఈ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసుకుని రోడ్లు నిర్మించు కుంటం జరిగిందని ఆయన అన్నారు.నరసాపురం నుండి పెదన మచిలీపట్నం వెళ్లే నేషనల్ హైవే ( జాతీయ రహదారి) హైవేగా వెళ్లడం జరిగిందన్నారు. మొగల్తూరు ఊరిలో నుండి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినటం వలన సత్ర పాలెం నుండి పెద్దపల్లి పాలెం వరకు మొగల్తూరు ఊరిలో రోడ్డు రూ:10 కోట్లు మంజూరు చేయటం జరిగిందని ఆయన అన్నారు.టెండర్లు పిలిచి వెంటనే పనుల మొదలుపెట్టి పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట జడ్పిటిసి తిరుమని బాపూజీ, అయితం బాబురావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పథకాలు రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం

**- అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవి**



**మొగల్తూరు,మేజర్న్యూస్:**రాష్ట్రంలో త్వరలో జరగబోవు ఎన్నికలలో తెలుగుదేశం - జనసేనపార్టీల కూటమికే రాష్ట్రంలోని అగ్నికుల క్షత్రియులు మద్దతుగా నిలుస్తారని తెలుగుదేశం పార్టీ అగ్నికుల క్షత్రియుల రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం ముత్యాలపల్లి గ్రామంలో అగ్నికుల క్షత్రియ సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం - జనసేనపార్టీల కూటమికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ముందుగా ముత్యాలపల్లి గ్రామంలో గల స్వర్గీయ ఎన్. టీ ఆర్, అగ్నికుల క్షత్రియుల జాతిపిత కొపనాతి కృష్ణమ్మ గార్ల విగ్రహాలకు పూల మాలలు వేసారు. అనంతరం ముత్యాలపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ, రాబోయే ఎన్నికలలో, రాష్ట్ర భవిష్యత్ కోసం, ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను అంతమొందిచడం కోసమే తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఏర్పడిందని, అగ్నికుల క్షత్రియ ప్రజలందరూ దీనిని గమనించాలని అన్నారు. ఈ వై.సి.పి ప్రభుత్వంలో రాష్టంలో సుమారు అరవై లక్షలు ఉన్న అగ్నికుల క్షత్రియులకు ప్రాధాన్యత లేదని అన్నారు. అగ్నికుల క్షత్రియులపై దాడులు చేయడమే కాకుండా, అధికార పార్టీ నేతలు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో అగ్నికుల క్షత్రియులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందని అన్నారు. గతంలో అనేక పథకాలతో చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కార్పొరేషన్ ల ద్వారా, ఆదరణ పథకం ద్వారా చేయూత అందించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ దేనని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అగ్నికుల క్షత్రియులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ముత్యాలపల్లి గ్రామ ప్రజలకు కొప్పాడ రవి వివరించారు. తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఎవ్వరిని ప్రకటించినా, అగ్నికుల క్షత్రియులంతా ఏకతాటిపై ఉండి ఆ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బంధన నర్సింహాస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లాటి బాలకృష్ణ, మొగల్తూరు మండల బిసి సెల్ అధ్యక్షులు కొల్లాటి మూలాస్వామి, కొల్లాటి పెంటయ్య, తిరుమాని హేమంత్, దొంగ శ్రీను, ముత్యాలపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జగన్కు తగిన బుద్ధి చెప్పాలి

**మాజీ మంత్రి జవహర్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :**రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి జవహర్ అన్నారు. బుట్టాయిగూడెంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు. గతంలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమాన్ని ఎలా నిర్వహించారో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రా కదలిరా కార్యక్రమాన్ని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కళాశాల బస్సుల్లో ప్రజలను తరలించడం కోసం ఇంటర్మీడియట్ విద్యార్థులు సంవత్సరం పాటు చదువుకున్న చదువుని వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సభకు ప్రజల్ని తరలించేందుకు చిన్నపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 5వ తేదీన చింతలపూడి లో జరగనున్న రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి టీ నర్సాపురం మాజీ ఎంపీపీ సేలం వెంకటేశ్వరరావు రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు ఎంద్రప్రగడ శ్రీనివాస్ గద్దె అబ్బులు మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు పారేపల్లి నరేష్ పార్టీ నాయకులు సున్నం నాగేశ్వరరావు భీమేశ్వరరావు మన్నెల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ప్రజలను మోసం చేయడానికి జగన్ 'సిద్ధం'

**- సభల ఆర్భాటాల కోసం ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా?**



**దెందులూరు,మేజర్న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి యువతకు భవిష్యత్తు ఇవ్వటం చేతకాని జగన్ రెడ్డి,తన సభల ఆర్భాటాల కోసం నేడు ఇంటర్ విద్యార్థుల జీవితాలతో సైతం అడుకుంటున్నారని, త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి ఒక్క యువత సహా,వారి కుటుంబ సభ్యులు మొత్తం జగన్కి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం సోమవరప్పాడులో శుక్రవారం జరిగిన బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరులో జరిపే సిద్ధం సభ కోసం ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారని, రాకపోతే ఫించన్లు,ఆసరా రావని భయపెట్టి వారిని తీసుకువచ్చి ఆర్భాటాలు పోతున్నారని, జగన్ దెందులూరు సభకు జనాల్ని తరలించటానికి శనివారం జరగాల్సి ఉన్న ఇంటర్ ప్రథమ సంవత్సరం పర్యావరణ విద్య పరీక్షను సైతం 23వ తేదీకి వాయిదా వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ యలమర్తి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రీ రంగారావు, మాజీ ఎంపిటిసి అల్లు జ్యోతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, గ్రామ తెలుగుదేశం యువ నాయకులు మాగంటి గిరిధర్, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, నియోజకవర్గ ఎన్నికల కోర్డినేటర్ ఇప్పిలి వెంకటేస్వరావ్ (వై.వి.ఆర్),బిసి నాయకులు సిమే సురేష్, సూరిబాబు, బూత్ ఇంచార్జ్ కచ్చా పెద్దిరాజు ఉప్పే రంగారావు, కొడాలి బాబీ సహా పలువురు టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

### ఉల్లంపర్రు మాంటిస్సోరిస్లో ఘనంగా మెగా సైన్స్ ఫెయిర్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:**ఫిబ్రవరి 2,3,4 తేదీలలో 3 రోజుల పాటు ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ లో నిర్వహించే మెగా సైన్స్ పెయిర్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి డీఈవో ఆర్ .వెంకటరమణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ డా.బాబ్జి టిటిడి దేవస్థానం బోర్డ్ మెంబెర్ మేకా శేషు బాబు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖా అధికారి ఆర్ .వెంకటరమణ మాట్లాడుతూ మాంటిస్సోరిస్ విద్యార్థులు తలపెట్టిన ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఒకే స్కూల్ నుండి 558 ప్రాజెక్ట్స్ పెట్టడం650 మంది విద్యార్థులు పాల్గొనడం అనేది సామాన్యమైన విషయం కాదని అన్నారు. మరో ముఖ్య అతిథి మేకా శేషు బాబు మాట్లాడుతూ విద్యార్థులు మాంటిస్సోరిస్ విద్యాసంస్థలు గతంలో నిర్వహించిన లిమ్కా బుక్ అఫ్ రికార్డు కి రావడం జరిగిందని అదేవిధంగా నేడు మళ్ళీ ఈ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు కోసం ప్రయత్నం చేస్తున్న అందుకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ మద్దాల వాసు మాట్లాడుతూ ఈరోజు సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవం చాలా ఘనంగా జరిగిందని, సుమారుగా 3 వేల మందికి పైగా సందర్శకులు విచ్చేసరని విచ్చేసిన ప్రతి ఒక్కరికి అల్పాహారం ఏర్పాటు చేశాం అని వారు కిలోమీటర్ పొడవున ప్రాజెక్ట్ లు చూడటానికి అనువుగా ఏర్పాట్లు చేసాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న , మండల విద్యాశాఖ అధికారులు వీరా స్వామి , ఆర్ ఎన్ వి జి ఎస్ శర్మ స్కూల్ విద్యాసంస్థలు అకడమిక్ డైరెక్టర్ మద్దాల వాసు , సెక్రెటరీ ,కరస్పాండెంటు మద్దాల రాంప్రసాద్ , ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వసంత లక్ష్మి పాల్గొన్నారు.